# నిన్నకాని రేపటి రోజు

జయంతి వెంకట రమణ



పిల్లలు నలుగురు నాలుగు మూలల నుండి ఇంటికి వచ్చిననాడే పండుగ ఏ తల్లిదండ్రులకైనా. శేఖరు వచ్చాడు. ఒక్కడే రాలేదు. భార్యా పిల్లలతో

వచ్చాడు రాజు కూడ తన కుటుంబంతో వచ్చాడు. రెండో కూతురు వచ్చింది. పిల్లలతో అనాకపల్లి నుండి పెద్ద కూతురు అత్తనారు ఆ ఊరే. ఆమె

కూడ ఉంది. వారేకాక బంధుబలగం అంతా ఉంది ఇంతమంది రావటానికి కారణం పెద్ద కూతురి కూతురు వివాహం జరగటమే పెళ్లైన మర్నాడే వెళ్ళిపోతా మన్నారు రాజు, శేఖరులు. సీతారామయ్య గారే వాళ్ళని ఒకటి, రెండు రోజులు ఆగమన్నారు రెండో కూతుర్ని కూడ కదలనీయ లేదు ఆ తరువాతే తానే చెప్పారు కొడుకులతోను కూతుళ్ళతోను మాటాడవలసి ఉందని ఉండబట్టలేక రాజు రహస్యంగా తల్లి నడిగాడు

"ఏమిటమ్మా! నాన్నగారు మాతో మాటాడవలసిన విషయం!" అని

"మీ నాన్నగారు నాతో ఏమీ చెప్ప లేదురా!" అందామె.

"ఇల్లు అమ్మకం విషయం అయి వుంటుందేమో నమ్మా" నడిగాడు.

"అదేమో నాకు తెలియదు రాజు" అందామె.

ఇక ఆమె నడిగి ప్రయోజనం లేదని గ్రహించి నెమ్మదిగా అవతలికి వెళ్ళి పోయాడు. వెళ్ళిపోతూ ఎందుకైనా మంచిదని చెల్లెలు సుమకు ఒప్పగించి మరీ వెళ్ళాడు

"నాన్న గారు అన్న లిద్దర్ని ఎందు కుండమన్నారో, మాటాడవలసిన దేమిటో తెలియక సస్పెన్సుతో కొట్టుకోలాడి పోతున్నారమ్మా. రాజు నన్నడిగాడు నాకేం తెలుస్తుంది. ఇల్లు అమ్మేసి ఇద్దరికీ వాటా చేసి యిచ్చేస్తారేమో అని అలగా ఉ దమ్మా ఇద్దరికీ" అంది సుమ.

"అదే అవుతుందేమోనమ్మా" అంది తల్లి రాధమ్మ.

"అదేమిటమ్మా అలాంటావు? ఇల్లు ఒప్పేస్తే మీ రెక్కడుంటారు? ఈ రోజుల్లో కాబట్టి ఈ మాత్రం ఆశ్రయా నైనా సంపాదించుకో గలిగారు. ఈ రోజుల్లో అయితే ఇల్లు కొనగలమా? కట్టగలమా? నాన్నగారు ఉద్యోగం లోంచి రిటైర్ అయి దాదాపు సంవత్సరం అయిపోతోంది ఈ ఇల్లు కూడ లేక పోతే ఎలాగమ్మ!" అంది సుమ

"పోనీలే సుమా! చిన్నదానివైనా నీ మనసుకు పట్టింది. అయినా మీ నాన్న గారెలా చేస్తే అలా! నేనేమీ చెప్ప లేను" అందామె విరక్తిగా

తల్లిని మరేమీ ప్రశ్నించలేక తిరిగి వచ్చేసింది సుమ పెద్ద కూతురికి పెళ్ళి హడావుడి అందుచేత ఆమెకీ విషయమే పట్టలేదు

రాజు తల్లితో మాటాడి రావడం శేఖరు చూశాడు

"ఏరా రాజూ! అమ్మేమంది?" అడిగాడు శేఖరు తమున్ని

"ఏ విషయం?" అడిగాడు రాజు.

"అదే నాన్న గారు మనల నెందు కుండమన్నారో ఒకటైపై ఉంటుంది" అన్నాడు.

"ఏమిటి?" అడిగాడు రాజు.

నాన్నగారు రిటైర్ అయిపోయారు. ఆ తరువాతి కార్యక్రమం గురించి మాటాడతారేమో."

"అదే ప్రసంగం వస్తే మనం ఏం చెప్పాలో ముందుగా అనుకోవాలిగా" అన్నాడు రాజా

"ఏంచేద్దామంటావు?"

"ఏం చెయ్యాలో, ఏం మాటాడాలో పెద్దవాడివి నీవే చెప్పు"

"నాన్నగారికి ఉద్యోగం లేదు. అందుచేత మనలనుండి ఆయన ఆశించేది మన దగ్గర అమ్మా నాన్నా ఉండటం. అందుచేత నాన్నగారేదో నిర్ణయం తీసుకుని ఉండి ఉంటారు నేను పెద్దవాడిని కనుక నా దగ్గర ఉండాలని అనుకున్నా అనుకోవచ్చు," అన్నాడు శేఖరు

"నిజం కావచ్చు" అన్నాడు రాజా చాలా జాగ్రత్తగ

"అమ్మకు నీవంటే యిష్టం నీవు ఎంత కాదన్నా అమ్మకు కా పక్షపాతం వుంది. ఎందుకంటే నాకు మా అమ్మాయి సీతమీద ఉన్న అభిమానం, మిగిలిన వారిపై అంత లేదు మీ వదినకు రమేష్ అంటే అభిమానం. అలా పిల్లలమీద పక్షపాతం వహించని తల్లిదండ్రులు ఉండరు. అందుచేత అమ్మను బట్టి నాన్నగారు కూడ నీ దగ్గరే ఉండాలని అంటారేమో!"

"అదీ నిజమే" అన్నాడు రాజా మరీ జాగ్రత్తగ

"కానీ ఇద్దరూ నీ దగ్గర ఉండాలన్నా, నీకు కష్టమే నీదైన, నాదైన పెద్ద జీతం కాదుగదా"

"అదీ నిజమే" అన్నాడు రాజా కొద్దిగ తల ఎత్తి

"అందుచేత ఇద్దరికీ సమ్మతమైన మార్గమేదో ఆలోచించాలి." శేఖరన్నాడు.

"నాన్నగారికి పెన్షను వస్తుందాలి. ప్రావిడెంటు ఫండు కూడ వచ్చి ఉండాలి స్వంత ఇల్లుంది ఆయన ఉపాధ్యాయుడిగా పనిచేశారు కాబట్టి నాలుగురాళ్లు ట్యూషన్లు చెప్పి సంపాదించుకోగలరు. అందుచేత అమ్మా నాన్నా యిక్కడే వుంటే మంచిది. మనం ప్రతినెల ఇంతో అంతో పంపితే సరిపోతుంది"

"నీ వన్నది నిజమే రాజూ! కాని వృద్ధాప్యంలో, కొడుకులుండి కూడ తల్లిదండ్రులను చూశారుకారని లోకం అంటుంది"

"ఇది చూడకపోవట మెలా అవుతుంది? మనం ప్రతినెల ఇంతో అంతో పంపుతాంగా. అప్పుడప్పుడు చూచిపోతూంటాముగా"

"కాని లోకాని కది అక్కరలేదు రాజా"

"అయితే మరేం చేద్దాం."

(ముగింపు వచ్చే సంచికలో)